www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 152 | హైదరాబాద్ | బుధవారం | 20-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## సింగరేణికి బంగారు అవకాశం వచ్చింది



**హైదరాబాద్ ఆగస్టు 19 (సిద్దిపేట పవర్):** సింగరేణి సంస్థ కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించింది. బంగారం, రాగి గనుల అన్వేషణకు లైసెన్స్ దక్కించుకుంది. కర్ణాటకలోని దేవదుర్గ్‌లో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 37.75శాతం రాయల్టీని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్ 1 బిడ్డర్‌గా నిలిచిందని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయం సాధించినట్టు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణ పూర్తి చేస్తామని సీఎండీ బలరామ్ స్పష్టం చేశారు.

కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలం వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం దాదాపు రూ.90 కోట్లు వ్యయం అవుతుండగా..అందులో రూ.20 కోట్లు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా చెల్లిస్తుంది


## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**డ్రైనేజ్, స్టాఫ్ కొరత, పరికరాల సమస్యలు పరిష్కరిస్తాం**

**కొత్త ఐవీఎఫ్ సెంటర్ల ఏర్పాటు, నిబంధనలు పాటించాలి**

**లేకపోతే క్లినిక్‌లపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**గాంధీ ఆస్పత్రిని సందర్శించిన మంత్రి దామోదర రాజనర్సింహ**



**హైదరాబాద్ ఆగస్టు 19 (సిద్దిపేట పవర్):**

ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గాంధీ ఆస్పత్రిని సందర్శించి పేషెంట్లు, అటెండెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆస్పత్రిలో డ్రైనేజ్ సమస్య, ఎలక్ట్రిసిటీ, ఫైర్ సర్వీసులు, నర్సింగ్ విభాగంలో కొరతలు ఉన్నాయని గుర్తించామని తెలిపారు. మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు అన్నీ ఒకే ఫ్లోర్‌లో ఉండాలనే అభిప్రాయాలు కూడా వచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆస్పత్రుల సంఖ్య పెరిగినా, పరికరాలు సరిపోవడం లేదని, క్రిటికల్ కేసుల్లో స్టాఫ్ కొరత ...మిగతా 2లో

## భూగర్భ విద్యుత్ లైన్లు ఎప్పుడో?

**నగరంలో ప్రతిపాదనలకే పరిమితమైన వైనం..**

**రూ.15 వేల కోట్లు అవసరం ఉన్నట్లు అంచనా**

**నిధుల లేమితో వెనుకడుగు..**

**ఇప్పటికీ ప్రారంభం కాని పనులు**

**తరచూ తెగిపడుతున్న ఓవర్‌హెడ్ లైన్లు..**

**మృత్యువాతపడుతున్న సిటిజన్లు**

**హైదరాబాద్ ఆగస్టు 19 (సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ మహా నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా ప్రధాన రహదారులు, వీధుల్లో వేలాడుతున్న ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లను తొలగించి, వాటి స్థానంలో భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ నిర్ణయించింది. ఆ మేరకు సెక్షన్ల వారీగా ఫీడర్ల వివరాలను సేకరించింది.

ఒక్కో సెక్షన్‌కు రూ.వంద కోట్ల చొప్పున గ్రేటర్ వ్యాప్తంగా ఇందుకు రూ.15 వేల కోట్లకుపైగా అవసరం ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసింది. మెట్రోజోన్ పరిధిలోని హైదరాబాద్ సెంట్రల్, బంజారాహిల్స్, సికింద్రాబాద్ సర్కిళ్లలో డిస్ట్రిబ్యూషన్ లైన్లు మినహా 33/11 కేవీ లైన్ల పనులు దాదాపు పూర్తి అయ్యాయి. ఇక మేడ్చల్ (హబ్సిగూడ, మేడ్చల్ సర్కిల్), ...మిగతా 2లో





## ఉపరాష్ట్రపతిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని

# పార్టీలకతీతంగా గెలిపించాలి

**తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒక్కతాటిపైకి రావాలి**

**తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒక్కతాటిపైకి రావాలి**

**చంద్రబాబు, జగన్, కేసీఆర్, ఓవైసీ ఒకే మాటపై ఉండాలి**

**పీవీని ప్రధానిని చేసినప్పుడు టీడీపి మద్దతు ఇచ్చింది**

**ఎన్టీఆర్ లాగా రాజకీయ విజ్ఞతను ప్రదర్శించాలి**

**అంతరాత్మ ప్రబోదానుసారం ఎంపీలు ఓటు వేయాలె**

**ఈ నెల 21న సుదర్శన్‌రెడ్డి నామినేషన్ వేస్తారు**

**జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ చెందిన వ్యక్తి కాదు**

**రాజ్యాంగ నిపుణుడు ఉపరాష్ట్రపతిగా ఉంటే దేశనికి మేలు**

**ఆయన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది**

**రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలి**

**చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్, అసద్‌కు విజ్ఞప్తి చేస్తున్నా**

**రాజ్యాంగాన్ని రక్షించాలంటే న్యాయకోవిదుడు అవసరం**

**రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూసే వారిని ఓడించాలె**



**హైదరాబాద్ ఆగస్టు 19 (సిద్దిపేట పవర్):**

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును ప్రకటించడంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ ముందుకు రాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ మాట్లాడుతూ .. "జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మా పార్టీ ప్రతినిధి కాదు. ఆయనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదు. రాజ్యాంగాన్ని రక్షించాలంటే న్యాయకోవిదుడు అవసరం. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్, అసదుద్దీన్ తదితర నాయకులు కూడా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ...మిగతా 2లో

## నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు

**సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ**

**దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని తీవ్ర విమర్శలు**

**ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ**

**మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ**

**గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్**



2

## కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు**

**పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్**

**కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణ**




2

## కిషన్ రెడ్డి, బండి సంజయ్‌పై మహేష్ గౌడ్ ఘాటు విమర్శలు

**బండి సంజయ్‌కి పీసీసీ చీఫ్ స్వీట్ వార్నింగ్**

**రైతులకు యూరియా అందక కేంద్రంపై మండిపడ్డ మహేష్ గౌడ్**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టేందుకే కుట్రలు చేస్తున్నారని ఆరోపణ**

**కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నా రాష్ట్ర సమస్యలు పట్టించుకోవట్లేదని విమర్శ**

**బీజేపీ-బీఆర్ఎస్ మధ్య లోపాయికార ఒప్పందం ఉందని ఆరోపణలు**



2

## ప్రతి ప్రయత్నం సమాజ పురోగతికి దోహదం చేస్తుంది

**వ్యవసాయ రంగంలో పరిశోధనలతోనే ఉన్నత జ్ఞానం సాధ్యం**

**వ్యవసాయ రంగంలో నూతన వరవడి ఏంతో అవసరం**

**ఉద్యాన విశ్వవిద్యాలయంలో అక్షయ డైనింగ్ హాల్ ప్రారంభం**

**వ్యవసాయ శాఖ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్ ఆగస్టు 16 (సిద్దిపేట పవర్):**

విద్యార్థులు క్షేత్రస్థాయిలో పరిశోధన ప్రారంభించినప్పుడే పలు విషయాలు బోధపడతాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని ములుగు తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సౌకర్యం కోసం అక్షయ డైనింగ్ హాల్‌ను తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కొండా లక్ష్మణ్, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డీ,రాజిరెడ్డి, లతో కలిసి ఆయన ప్రారంభించారు. అందుకు ముందు యూనివర్సిటీ ఆవరణలో ...మిగతా 2లో


## పెద్ద టోర్నీల్లో బుమ్రా ఆడాల్సిందే.. ఆ ఇద్దరి వల్లే సంజూకు ఛాన్స్..!

**ఆసియా కప్ 2025 కోసం 15 మంది సభ్యులతో భారత జట్టు ప్రకటన**

**దాదాపు ఏడాది తర్వాత టీ20 జట్టులోకి తిరిగి వచ్చిన శుభ్‌మన్ గిల్**


**టీమిండియా వైస్ కెప్టెన్‌గా గిల్‌కు కీలక బాధ్యతలు**

**గిల్ రాకను మనస్ఫూర్తిగా స్వాగతించిన కెప్టెన్ సూర్యకుమార్**




2

## టెలికం కంపెనీలకు లాభాల మోత!



3

**12–14 శాతం పెరగొచ్చు**

**డేటాకు పెరుగుతున్న డిమాండ్**

**దీంతో అధిక ఆదాయం**

**తగ్గుతున్న మూలధన వ్యయాలు**

**క్రిసిల్ రేటింగ్స్ అంచనా**

# ప్రతి ప్రయత్నం సమాజ పురోగతికి దోహదం చేస్తుంది

మొదటిపేజీ తరువాయి

మొక్కలు నాటారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయ రంగంలో క్షేత్రస్థాయిలో పరిశోధనలు ప్రారంభించినప్పుడే ఉన్నత జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. ప్రతి విద్యార్థికి ప్రభుత్వ ఉద్యోగాలే వస్తాయని ఆశ కాకుండా తమ నేర్చుకున్న పరిశోధనలపై ప్రత్యేక శ్రద్ధ చూపినప్పుడు వారే పట్టుదలతో ఎదుగుతారన్నారు. విద్యార్థులు కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అందులో భాగంగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో నూతన వరవడిని తో పరిశోధనలు చేసి, రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలని ఆశిస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఈ సౌకర్యం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వ్యవసాయ రంగంలో నాణ్యమైన పరిశోధనలు చేయడానికి ఇది ప్రేరణనిస్తుందని తెలిపారు. విద్యార్థులు కూడా ఈ ఏర్పాటుకు వ్యాసారంగా పలు విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందుకు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇక్కడి పరిశోధనల ద్వారా వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకురావడానికి ప్రయత్నించవచ్చు అన్నారు. విద్యార్థులు వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు, పరిశోధనలు చేయడానికి ఇది ప్రోత్సాహకంగా మారుతుందన్నారు. విద్యార్థులు బాధ్యతగా భావించి వారి విధులు నిర్వర్తించడంలో నిజాయితీగా ఉండాలని కోరారు ఎందుకంటే ప్రతి చిన్న ప్రయత్నం సమాజం మరియు దేశం యొక్క పురోగతికి దోహదపడుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులను వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం గ్రామాల్లోని రైతుల వద్దకు తీసుకెళ్లి పలు సూచనలు తీసుకుంటే వ్యవసాయ రంగంపై పట్టు సాధించవచ్చు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, మినిస్టర్ ఓఎస్డి చంద్రమోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్పర్సన్ విజయ మోహన్, ఏ భగవాన్ ఎన్ శ్రీనివాసన్, చిన్న సురేష్ కుమార్ విజయ్, సతీష్, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పెద్ద టోర్నీల్లో బుమ్రా ఆడాల్సిందే.. ఆ ఇద్దరి వల్లే సంజూకు ఛాన్స్..!

- ఆసియా కప్ 2025 కోసం 15 మంది సభ్యులతో భారత జట్టు ప్రకటన
- దాదాపు ఏడాది తర్వాత టీ20 జట్టులోకి తిరిగి వచ్చిన శుభ్‌మన్ గిల్
- టీమిండియా వైస్ కెప్టెన్‌గా గిల్‌కు కీలక బాధ్యతలు
- గిల్ రాకను మనస్ఫూర్తిగా స్వాగతించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్


స్పోర్ట్స్ బ్యూరో ఆగస్టు 19 (సిద్ధిపేట పవర్):

యూఏఈ వేదికగా వచ్చే నెలలో జరగనున్న ఆసియా కప్ 2025 కోసం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ భారత జట్టును ప్రకటించింది. ఈ టోర్నీ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులోకి భారత టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి రావడం విశేషం. దాదాపు ఏడాది తర్వాత పొట్టి ఫార్మాట్‌లోకి పునరాగమనం చేయడమే కాకుండా, వైస్ కెప్టెన్‌గా కీలక బాధ్యతలు అందుకోనున్నాడు. గిల్ జట్టులోకి రావడంపై టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశాడు.

మంగళవారం జట్టును ప్రకటించిన అనంతరం సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, "శుభ్‌మన్ గిల్ తిరిగి రావడం చాలా ఆనందంగా ఉంది. గతంలో నేను కెప్టెన్‌గా ఉన్నప్పుడు శ్రీలంక పర్యటనలో గిల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అక్కడి నుంచే టీ20 ప్రపంచకప్ కోసం మా కొత్త ప్రయాణం మొదలైంది" అని గుర్తుచేశాడు. టెస్ట్ సిరీస్‌లు, ఛాంపియన్స్ ట్రోఫీతో బిజీగా ఉండటం వల్ల గిల్ టీ20లకు దూరమయ్యాడని, ఇప్పుడు జట్టులోకి రావడం శుభపరిణామమని పేర్కొన్నాడు.

ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ అద్భుతంగా రాణించాడు. 15 ఇన్నింగ్స్‌లలో 50 సగటు, 155.87 స్ట్రైక్ రేట్‌తో 650 పరుగులు సాధించి జట్టును ప్లేఆఫ్స్‌కు చేర్చాడు. అంతర్జాతీయ టీ20ల్లోనూ అతనికి మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకు 21 మ్యాచ్‌లు ఆడి ఒక సెంచరీ, మూడు అర్ధ సెంచరీలతో 578 పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీలు





చేసిన అతికొద్ది మంది భారత ఆటగాళ్లలో గిల్ ఒకడు.

ఈ సందర్భంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడుతూ, షెడ్యూలింగ్ సమస్యల వల్లే గిల్ గత కొంతకాలంగా టీ20లకు దూరమయ్యాడని స్పష్టం చేశారు. "గిల్ అందుబాటులో లేనందునే సంజూ శాంసన్‌కు అవకాశం దక్కింది. గతంలో గిల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అతని ఫామ్ దృష్ట్యా జట్టులోకి తీసుకోవడం సరైన నిర్ణయం" అని తెలిపారు. అయితే, తుది జట్టులో గిల్‌కు నేరుగా చోటు దక్కుతుందా అనే ప్రశ్నకు, "దుబాయ్ వెళ్ళాక కెప్టెన్, కోచ్ కలిసి తుది నిర్ణయం తీసుకుంటారు. ఇప్పుడు మా వద్ద ఎక్కువ ఆప్షన్లు ఉన్నాయి" అని అగార్కర్ బదులిచ్చారు.

# కిషన్ రెడ్డి, బండి సంజయ్‌పై మహేష్ గౌడ్ ఘాటు విమర్శలు

- రైతులకు యూరియా అందక కేంద్రంపై మండిపడ్డ మహేష్ గౌడ్
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టేందుకే కుట్రలు చేస్తున్నారని ఆరోపణ
- కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నా రాష్ట్ర సమస్యలు పట్టించుకోవట్లేదని విమర్శ
- బీజేపీ-బీఆర్ఎస్ మధ్య లోపాయికార ఒప్పందం ఉందని ఆరోపణలు

హైదరాబాద్ ఆగస్టు 19 (సిద్దిపేట పవర్):

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ యూరియాను రాష్ట్రానికి తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.



యూరియా కోసం రైతులు ఇక్కడ ఆందోళన చేస్తుంటే కిషన్ రెడ్డి ఢిల్లీలో నిద్రపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విషయంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు యూరియా కోసం కేంద్రానికి లేఖలు రాశారని గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ లు లోపాయికారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని ఆరోపించారు.

# ఉపరాష్ట్రపతిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పార్టీలకతీతంగా గెలిపించాలి

మొదటిపేజీ తరువాయి

గెలిపించేందుకుమద్దతు ఇవ్వాలి" అని విజ్ఞప్తిచేశారు.

అలాగే NDA అభ్యర్థి గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని, రిజర్వేషన్లు రద్దు చేసే ప్రయత్నాలు జరుగుతాయని హెచ్చరించారు. "మహారాష్ట్రలో లక్షలకొద్దీ కొత్త ఓటర్లు నమోదవడం ఆందోళన కలిగించే విషయం" అని అన్నారు. "ఆత్మప్రబోధంతో ఓటు వేయండి. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రతిపాదించారు. ఆయన నిజంగా బీసీల గొంతుక. ఎక్స్పర్ట్ కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు బలహీన వర్గాలకు ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించాలంటూ సూచనలు చేశారు" అని గుర్తుచేశారు. నామినేషన్ అనంతరం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అందరి సలహాలు తీసుకుని ప్రచారం ముందుకు తీసుకువెళ్తారని సీఎం తెలిపారు. "తెలుగు ప్రజలంతా కలిసి NTR లాగ స్ఫూర్తి పొందుతూ సుదర్శన్‌రెడ్డిని గెలిపిద్దాం" అని రేవంత్ పిలుపునిచ్చారు.




# కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు
- పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణ

హైదరాబాద్ ఆగస్టు 19 (సిద్దిపేట పవర్):

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు.

కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.





# నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు

- సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ
- దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని తీవ్ర విమర్శలు
- ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
- మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
- గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్

న్యూఢిల్లీ ఆగస్టు 19 (సిద్దిపేట పవర్):

భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు



వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు.

రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.


**నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక**

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయాలపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబుదారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు.

# ఏసీబీ వలలో తహశీల్దారు మరియు మండల సర్వేయర్

ఆమనగల్ ఆగస్టు 19(సిద్దిపేట పవర్):

ఏసీబీ దాడులు చేసి ఎంతో మంది అవినీతి అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటున్నా రాష్ట్రంలో అవినీతికి మాత్రం తెరపడటంలేదు. నిత్యం ఎక్కడో ఒకచోట లంచాల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలో ఇద్దరు అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు. ఆమనగల్ మండల రెవెన్యూ అధికారి చింతకింది లలిత, మండల సర్వేయర్ కోట రవి లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. తన అమ్మమ్మ పేరు మీద ఉన్న భూమిని తన పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేయడానికి, రికార్డుల్లో కొన్ని కరెక్షన్స్ చేయడానికి తహసీల్దార్, సర్వేయర్ చెరొక రూ.50 ఇవ్వాలని డిమాండ్ చేశారని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దాంతో హైదరాబాద్ నగర రేంజ్ రెండో యూనిట్‌కు చెందిన అధికారులు రంగంలోకి దిగారు. సర్వేయర్ ఫిర్యాదుదారు నుంచి రూ.50 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రి



యను మొదలుపెట్టడం కోసం తహసీల్దార్ లలిత అప్పటికే రూ.50 వేలు లంచం తీసుకున్నట్లు గుర్తించారు. నిందితులిద్దరినీ ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అవినీతి నిరోధక విభాగం ప్రజాసంబంధాల అధికారి పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి లంచం కోసం డిమాండ్ చేస్తే ప్రజలు 1064 నెంబర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# భూగర్భ విద్యుత్ లైన్లు ఎప్పుడో?

మొదటిపేజీ తరువాయి




రంగారెడ్డి (సైబర్‌సిటీ, రాజేంద్రనగర్, సరూర్‌నగర్) జోన్ల పరిధిలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఇప్పటికీ ఓహెచ్ (ఓవర్ హెడ్ లైన్లే) కన్పిస్తున్నాయి.

ఈదురు గాలులతో కూడిన వర్షానికి తరచూ తెగిపడుతూ..అటుగా వచ్చి వెళ్లేవారిపై పడి అమాయక ప్రజల మృత్యువాతకు కారణమవుతున్నాయి. ప్రమాదాలను నియంత్రించడంతో పాటు వేలాడే కరెంట్ తీగలు కనిపించని నగరంగా తీర్చిదిద్దాలని భావించి..ఆ మేరకు నగరమంతా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇటీవలే ఉపముఖ్యమంత్రి భట్టి నేతృత్వంలోని ఇంజనీర్ల బృందం బెంగళూరులో పర్యటించి, ఆ మేరకు భూగర్భ విద్యుత్ కేబుల్ పనులను పరిశీలించింది. సెక్షన్లవారీగా ప్రతి పాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడంతో ప్రాజెక్ట్ విభాగం సమగ్ర నివేదికను సిద్ధం చేసింది.

**ప్రతిపాదన దశలోనే ఆ పనులు..**

గ్రేటర్‌లో ప్రస్తుతం 63 లక్షలకుపైగా విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో 52 లక్షలకుపైగా గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం రోజు గరిష్ట విద్యుత్ డిమాండ్ 65 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. పాతబస్తీ సహా ప్రధాన బస్తీల్లో ఇప్పటికీ నిజాం కాలం నాటి ఓవర్‌హెడ్ లైన్లు, ఇనుప స్తంభాలే దర్శనమిస్తున్నాయి. ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ లైన్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. చిన్నపాటి ఈదురుగాలితో కూడిన వర్షానికే తెగిపడుతున్నాయి. విద్యుత్ అంతరాయాలకే కాకుండా అనేక మంది మృత్యువాతకు కారణమవుతున్నాయి. లైన్ల కింద అనేక చోట్ల భారీ భవంతులు వెలిశాయి.

ఇంటిపై దుస్తులను ఆరవేసేందుకు వెళ్లిన మహిళలు, పతంగులను ఎగరేసేందుకు వెళ్లిన పిల్లలు ఓవర్ హెడ్ లైన్‌కు ఆనుకుని విద్యుత్ షాక్‌తో మృతి చెందుతున్న విషయం తెలిసిందే. ఓవర్‌హెడ్‌లైన్ల స్థానంలో యూజీ కేబుళ్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపర్చొచ్చని డిస్కం భావించినప్పటికీ.. ఇందుకు సంస్థ వద్ద సరిపడు నిధులు లేకపోవడం పనులకు విఘాతంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఏదైనా స్కీం ప్రకటించి నిధులు కేటాయిస్తే మినహా..ఇప్పట్లో ఈ పనులు మొదలయ్యే పరిస్థితి లేదు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

మొదటిపేజీ తరువాయి

ఎక్కువగా ఉన్నందున దీనిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి వెల్లడించారు. పేషెంట్ అటెండెంట్ల కోసం ప్రత్యేకంగా అకామిడేషన్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని, సీఎస్ ఆర్ కింద శాశ్వత నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గాంధీ ఆస్పత్రిలో రెండు వేలకుపైగా బెడ్స్ ఉన్నందున వాటికి తగిన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. పాత పరికరాలను తొలగించి, కొత్త పరికరాలతో భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఐవీఎఫ్ సెంటర్లలో నిబంధనలు అతిక్రమిస్తున్న కొన్ని క్లినిక్‌లపై చర్యలు ప్రారంభమయ్యాయని, కొన్నిటిని ఇప్పటికే మూసివేశామని వెల్లడించారు. అలాగే పెట్ల బురుజు, కొండాపూర్‌లో కొత్త ఐవీఎఫ్ సెంటర్ల ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇప్పటికే కొన్ని చోట్ల పాజిటివ్ ఫలితాలు వచ్చాయని వివరించారు. హాస్టల్ నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని, పరికరాల నిర్వహణ, స్టాఫ్ నియామకాలు వంటి అంశాలపై త్వరలోనే పూర్తి స్థాయి నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారు. "ప్రభుత్వం ఈ సమస్యలను సీరియస్‌గా తీసుకుంటోంది... త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి" అని ఆయన స్పష్టం చేశారు.

# కూతురి చందు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మృతి పట్ల పార్టీకి తీరని లోటు

దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 19 ప్రతినిధి

అక్బర్ పేట భూంపల్లి మండలం అక్బర్ పేట గ్రామ అధ్యక్షులు కూతురి చందు అంతిమయాత్రలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూతురి చందు మృతి పట్ల దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.వారి భౌతిక కాయానికి కాంగ్రెస్ జెండా కప్పి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరు వెంకటస్వామి.శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..





## ఫోటోగ్రాఫర్లను సన్మానించిన స్కై ఫౌండేషన్

**సికింద్రాబాద్, ఆగస్టు 19 ( సిద్దిపేట పవర్ )** వరల్డ్ ఫోటో గ్రఫీ డే సందర్భంగా వివిధ వార్త పత్రికలలో విశిష్ట సేవలు అందిస్తున్న ఫోటోగ్రాఫర్లను మంగళవారం పద్మారావు నగర్ చెందిన స్కై ఫౌండేషన్ నిర్వాహకులు శాలువా తో ఘనంగా సత్కరించారు. వారికి మెమొంటో, సర్టిఫికెట్లను అందచేశారు. ఒక్క క్లిక్ తో మనస్సును తాకే శక్తీ, దేశాన్ని కదిలించే శక్తీ, శాసించే శక్తీ ఒక్క ఫొటోకు మాత్రమే ఉంటుందన్నారు. అలాంటి ఫోటోలను తీసే ఫోటో గ్రాఫర్లకు అభినందించడం తమ బాధ్యత అని ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై సంజీవ్ కుమార్ అన్నారు. అవార్డు గ్రహీతలు, స్కై ఫౌండేషన్ అధ్యక్షులు డా.వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని పాల్గొన్నారు.




## దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ పై ఘాటు విమర్శలు

**కొత్త ప్రభాకర్ పులికేక కాదు, పిల్లికేక.**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 19 ప్రతినిధి**

దుబ్బాక సిఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా కోసం క్యూలో నిలబడిన అచ్చుమాయిపల్లి రైతు ఎల్లయ్య మృతి చెందగా, అప్పటి ఎంపీ కొత్త ప్రభాకర్ పరామర్శించలేదని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. "అలాంటి వ్యక్తి ఈరోజు రైతుల కోసం ధర్నా చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది" అని ఎద్దేవా చేశారు.కొత్త ప్రభాకర్ పులికేక కాదు పిల్లికేక" అని ఘాటు వ్యాఖ్య చేశారు. యూరియా కొరతపై ఆరోపణలు రష్యా-ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాల వల్ల యూరియా కొరత ఏర్పడిందని, అయినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెబుతూ బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రమే యూరియాను పంపి తెలంగాణ రైతులపై అన్యాయం చేసిందని తెలిపారు.కేంద్రం ప్రభుత్వం నానో యూరియాను వాడమని చెప్పి కేంద్రం యూరియా కోటాను తగ్గించిన విషయం తెలిసీ కొత్త ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై స్పందన లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు మూడు సంవత్సరాల్లో కూలిపోవడం బిఆర్ఎస్ అవినీతి ఫలితం. "ఇంటికి పోక్క పడ్డిందని ఇల్లును కూల్చుకుంటామా?" అని కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడడం వారి అజ్ఞానానికి నిదర్శనమని అటువంటి వ్యక్తిని దుబ్బాక ప్రజలు మోయాలని తెలిపారు. పైన వర్షాలు పడి కూడ వెల్లి వాగులో నీళ్లు పారితే అది కాళేశ్వరం ఘనత అని చెప్పడం బిఆర్ఎస్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంత దిగజారి రాజకీయాలు చేస్తుందో దుబ్బాక నియోజకవర్గం ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ కృషి గుర్తు:దుబ్బాక వాగు చెక్‌డ్యామ్‌లు ముత్యం రెడ్డి కృషి. రామగుండం ఎరువుల కర్మాగారానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 10 వేల కోట్ల రుణమాఫీ చేసి ఉత్పత్తిని పునరుద్ధరించారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి 20 నెలల్లో 45 సార్లు ఢిల్లీ వెళ్లి రాష్ట్ర సమస్యలు, రైతుల యూరియా కోసం కోరారు.రైతు పక్షపాతి కాంగ్రెస్ రైతులకు ₹2 లక్షల రుణమాఫీ చేసింది.సంవత్సరానికి ₹12,000 రైతు భరోసా ఇస్తుంది. ప్రతి క్వింటాల్‌కు ₹500 బోనస్ ఇస్తుంది. పేదలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ చేసింది. "రైతుల యూరియా కోసం కేంద్రంతో పోరాడి సాధించేది కాంగ్రెస్ ప్రభుత్వమే" అని ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## గదరాజు చందు కి గౌరవ డాక్టరేట్

**గదరాజు చందు కి శుభాకాంక్షలు తెలిపిన కడవేర్గు గ్రామ ప్రజలు**

**చేర్యాల, ఆగస్టు 19 (సిద్దిపేట పవర్)** ప్రపంచంలోని ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఓయూ ఠాగూర్ అడిటోరియంలో జరిగిన స్నాతకోత్సవంలో ఓయూ కులపతి(Chancellor), రాష్ట్ర గవర్నర్ గౌరవ శ్రీ జిష్ణుదేవ్ వర్మ , ఇస్రో చైర్మన్ Dr.నారాయణ్ , వీసీ కుమార్ మొగుళం చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన గదరాజు చందు కి గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ నేను అందుకుంటున్న ఈ డాక్టరేట్ పట్టా వెనుక ఎన్నో కష్ట సుఖాలు, ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపానని గుర్తు చేశారు.. దీనికి సహకరించిన మా కుటుంబ సభ్యులకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు. ప్రస్తుతం డా. గదరాజు చందు BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.. ఈ సందర్భంగా ఆయన్ని పలువురు అభినందించారు.



# టెలికం కంపెనీలకు లాభాల మోత!

- 12–14 శాతం పెరగొచ్చు
- డేటాకు పెరుగుతున్న డిమాండ్
- దీంతో అధిక ఆదాయం
- తగ్గుతున్న మూలధన వ్యయాలు
- క్రిసిల్ రేటింగ్స్ అంచనా

**న్యూఢిల్లీ, ఆగస్టు 19 (ప్రజాక్షేత్రం):**

టెలికం కంపెనీల నిర్వహణ లాభం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2025-26) 12-14% పెరగొచ్చని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. రూ.1.55 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది. డేటా వినియోగంతో సగటు యూజర్ నుంచి వచ్చే ఆదాయం (ఏఆర్పీయూ) పెరుగుతుందని పేర్కొంది. 5జీ సేవలను ప్రారంభించిన అనంతరం బలమైన పనితీరు, మూలధన వ్యయాల తీవ్రత తగ్గుతుండడం, మె రుగైన నగదు ప్రవాహాలు కంపెనీల రుణ పరపతికి మద్ద తుగా నిలుస్తున్నట్టు వివరించింది.

ఏఆర్పీయూ ప్రతి రూపాయి పెరుగుదలతో టెలికం కంపెనీలకు మొత్తంగా రూ.850-900కోట్లు సమకూరుతుందని వెల్లడించింది. టెలికం రంగంలో 93% చందాదారులను కలిగిన మూడు ప్రము ఖ టెలికం కంపెనీలపై (జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్) అధ్యయనం చేసిన క్రిసిల్ రేటింగ్స్ ఈ నివేదికను విడుదల చేసింది. టారిఫ్‌ల పెంపుతో టెలికం కంపెనీల నిర్వహణ లాభం 2024-25లో 17% వృద్ధి చెందడం గమనార్హం.

**ప్రీమియం ప్లాన్లు..**

ఓటీటీ సేవల కోసం డేటాకు డిమాండ్ పెరుగుతుండడంతో దీన్నుంచి ప్రయోజనం పొందేందుకు టెలికం కంపెనీలు ప్రీమియం ప్లాన్లను ఆఫర్ చేస్తుండడాన్ని క్రిసిల్ రేటింగ్స్ నివేదిక ప్రస్తావించింది. ఇది కూడా సగటు యూజర్ వారీ ఆదాయాన్ని పెంచుతుందని తెలిపింది. ఇక చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో టెలికం సేవల విస్తరణ మరో 4-5 శాతం పెరిగి 2026 మార్చి నాటికి 82 శాతానికి చేరుకుంటుందని అంచనా వేసింది.

వాయిస్ కాల్స్ ప్లాన్లను వినియోగిస్తున్న యూజర్లు డేటా ప్లాన్లకు మళ్లడం ఆదాయాన్ని పెంచుతుందని వివరించింది. ఈ ధోరణులతో టెలికం కంపెనీలకు ఆదాయం పెరుగుతుందని.. అదే సమయంలో కంపెనీలకు 60 శాతం వ్యయాలు స్థిరంగా ఉంటాయి కనుక నిర్వహణ లాభం అధికమవుతుందని పేర్కొంది. అలాగే, మూలధన వ్యయాల అవసరం తక్కువగా ఉండడంతో ఫ్రీక్యాష్ ఫ్లో (నికర మిగులు నిల్వలు) పెరుగుతుందని వివరించింది.

గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో 31 శాతంగా ఉన్న మూలధన వ్యయాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 24-26 శాతానికి (ఆదాయంలో) పరిమితమవుతాయని క్రిసిల్ రేటింగ్స్ అసోసియేట్ డైరెక్టర్ నితిన్ బన్సాల్ తెలిపారు. స్పెక్ట్రమ్ కొనుగోళ్లు దాదాపుగా 2022-23 ఆర్థిక సంవత్సరంలోనే ముగిశాయని, తదుపరి స్పెక్ట్రమ్ పెట్టుబడులు



2030లో అవసరపడతాయని చెప్పారు. ఇవన్నీ కలసి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.70,000 కోట్ల ఫ్రీ క్యాష్ ఫ్లోకు దారితీస్తాయని తెలిపారు. కంపెనీల నికర రుణ భారం 3.4 రెట్ల నుంచి 2.7 రెట్లకు (మూలధనంతో దిగొస్తుందన్నారు.

**రూ.225కు ఏఆర్పీయూ**

"గత ఆర్థిక సంవత్సరంలో ఏఆర్పీయూ రూ. 205గా ఉంటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.220-225కు చేరుకుంటుంది. ప్రధానంగా అధిక డేటా వినియోగం ఇందుకు దోహదం చేస్తుంది. 5జీ నెట్‌వర్క్ లభ్యత మరింత విస్తృతమై 2026 మార్చి నాటికి 45-47 శాతానికి చేరుకుంటుంది. 2025 మార్చి నాటికి ఇది 35 శాతంగా ఉంది"అని క్రిసిల్ రేటింగ్స్ డైరెక్టర్ ఆనంద్ కులకర్ణి తెలిపారు.

సోషల్ మీడియా యాప్‌లు, వీడియో స్ట్రీమింగ్, గేమింగ్, జెనరేటివ్ ఏఐ, డిజిటల్ మార్కెటింగ్ కోసం డేటా వినియోగం పెరుగుతున్నట్టు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో సగటు యూజర్ నెలవారీ డేటా వినియోగం 27జీబీగా ఉంటే, అది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 31-32జీబీకి పెరుగుతుందన్నారు. "టెలికం కంపెనీలు ప్లాన్లలో డేటా ప్రయోజనాలను తగ్గిస్తున్నాయి. లేదా అధిక డేటా ప్లాన్లపైనే 5జీ సేవలను ఆఫర్ చేస్తున్నాయి. ఈ చర్యలు కస్టమర్లు ప్రీమియం ప్లాన్లకు వెళ్లేలా చేస్తాయి. దీంతో కంపెనీల ఏఆర్పీయూ పెరుగుతుంది"అని కులకర్ణి వివరించారు.

## కుడవెల్లి వాగుకు పూజలు చేసి మొక్కుకున్న దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి

**కూడవెల్లి వాగు వద్ద పూజలు చేసిన ఎమ్మెల్యే**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 19 ప్రతినిధి**

వర్షాలు కురిస్తేనే పొంగిపొర్లే కూడవెల్లికి మండు టెండల్లో లో కూడా కాళేశ్వర జరాలు వారించి జీవం పోసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కూడవెల్లి వాగు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... దుబ్బాక నియోజకవర్గం లో పెద్దగా సాగునీటి వనరులు లేవని ఉన్న కూడవెల్లి వాగు మాత్రమే దుబ్బాకకు వరప్రసాదమని ఆయన పేర్కొన్నారు. కూడవెల్లి వాగు నీళ్లు నర్మల చెరువు నుంచి మానేరు మీదుగా ఎల్లంపల్లి నుంచి గోదావరి లో కలుస్తాయని ఆయన పేర్కొన్నారు. మల్లన్న సాగర్ నుంచి కాళేశ్వరం జలాలు వదిలి కూడవెల్లి వాగును కేసీఆర్ జీవనదిగా మార్చడం జరిగిందన్నారు. యాసంగిలోని 15 రోజులపాటు కూడవెల్లి ప్రవహించిందని ఆయన గుర్తు చేశారు. ఈవాగు మూలంగా ప్రత్యక్షంగా పరోక్షంగా గజ్వేల్, దుబ్బాక, సిరిసిల్ల నియోజవర్గంలోని వందలాది ఎకరాలకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. వరుణుడి కరుణ కరుణతో చెరువు కుంటలు పొంగి పోర్లాలని, పాడి పంటలతో రైతులు సంతోషంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బాధ్యతగా విధులు నిర్వహించాలి

**సిద్దిపేట సీపీ డా. అనురాధ..!!**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 19 ప్రతినిధి**

మిరుదొడ్డి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు బాధ్యతగా విధులు నిర్వహించి, ప్రజలతో మమేకంగా ఉంటూ దర్యాప్తులను తీసుకోవలసిన బాధ్యత సంబంధిత పోలీసులపై ఉందని సిపి డాక్టర్ అనురాధ అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కేసుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇసుక, జూదం, పిడిఎస్ రైస్ , అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేకంగా పెట్టాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్ వచ్చి దరఖాస్తు చేస్తే వారికి మర్యాదపూర్వకంగా దరఖాస్తును తీసుకొని వారి సమస్య పరిష్కారం చేయవలసిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బందికి క్రమశిక్షణతో పాటు ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసులో విలేజ్ యొక్క సమాచారం అందుబాటులో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసులు వారి విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సమయము దొరికినప్పుడల్లా వాకింగ్, రన్నింగ్, యోగా వంటివి పోలీసులు చేయాలని అన్నారు. పాత నేరస్తుడి కేడీలు, డీడీలు సస్పెన్షన్లను తరచుగా తనిఖీ చేస్తూ వారికి నియమ నిబంధనలు తెలపాలని అన్నారు. పాత కేసులపై నిగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీబీ రవీందర్ రెడ్డి, దుబ్బాక సిఐ శ్రీనివాస్, ఎస్ఐ సమంత, ఎస్బిఐ కిరణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేసిన రెవిన్యూ వ్యవసాయ అధికారులు

**అధికారులు తహసీల్దార్ నిర్మల, వ్యవసాయ వసంత రావు**

**సిద్ది పేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**జగదేవపూర్ జిల్లా కలెక్టర్, సిద్ది పేట వారి ప్రత్యేక ఆదేశానుసారం జగదేవపూర్ మండలంలోని ఎరువుల దుకాణాలను రెవిన్యూ వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నిర్మల మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ మండలంలో మంగళవారం వరకు 800 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయని ఇంకా 55 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సన్న చిన్నకారు రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. రైతులు అవసరం ఉన్నంతవరకే యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు యూరియాకు ప్రత్యామ్నాయం గా నానో



యూరియాను వాడినట్లయితే తక్కువ ఖర్చుతో పాటు కాలుష్యాన్ని కూడా నివారించవచ్చని అన్నారు. అదేవిధంగా ఎరువుల దుకాణదారుల స్టాక్ రిజిస్టర్లను గోడౌన్లను తనిఖీ చేసి ఈ పోస్ మిషన్ స్టాకు తో భౌతిక నిల్వలను సరిపోల్చి చూశారు. ఎవరైనా డీలర్లు గరిష్ట చిల్లర ధర యం ఆర్ పి కన్నా ఎక్కువకు యూరియా అమ్మినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన దుబ్బాక తహసిల్దార్ సంజీవ్ కుమార్

**దుబ్బాక సిద్ది పేట పవర్ న్యూస్ ఆగస్టు 19 ప్రతినిధి** దుబ్బాక మండలం కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులను తహసీల్దార్ సంజీవ్ కుమార్ మరియు వ్యవసాయాధికారి ప్రవీణ్ కుమార్ కలసి తనఖీ చేయటం జరిగింది. ఇంతవరకు వచ్చిన యూరియా, ఇతర ఎరువుల రికార్డులను మరియు రైతులకు ఇచ్చిన రిజిస్టర్ను తనిఖీ చేయటం జరిగింది. ఈపాస్ మెషిన్ మరియు ఓటీపీ ద్వారా రైతులకు యూరియా అందిస్తున్నామని తెలిపారు. రైతులకు దశల వారీగా ఎరువులు అందిస్తామని, ఆందోళన చెందకూడదని తెలిపారు. నానో యూరియా ను ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని ఆయన సూచించారు.



## ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి.

- ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు, అమలు చేయాలి.
- ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఏఎన్ఎం,జిఎన్ఎం ఉద్యోగాలు ఇవ్వాలి.

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 19 ప్రతినిధి**

సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్..రామక్కపేట PHC ల ముందు CITU ఆధ్వర్యంలో ఆషా వర్కర్లు ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఆషా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నేటికి జూలై నెల పారితోషికాలు రాకపోవడంతో ఆశా వర్కర్లము అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/లు, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో అశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆషా వర్కర్లకు రూ 50 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేస్తామనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్,సెలవులు ఇస్తామని,టార్గెట్స్ రద్దు చేస్తామని,ప్రమోషన్స్ కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఏఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో డైరెక్ట ప్రమోషన్ సౌకర్యం కల్పించాలనీ,,డిశెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ఏఎన్సీ, పిఎన్సీ తదితర టార్గెట్లను వెంటనే రద్దూర్ చేయాలనీ, గత 3 సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు.ఆశాలకు పారితోషికం లేని పనులు చేయించకూడదనీ తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని లేనియెడల రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని చదివించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా శ్యామల ఆశ వర్కర్స్ భాగ్యలక్ష్మి,సంతోష, శారద, పద్మ,విజయ,అనిత, భారతమ్మ,,లత,శోభ, తదితరులు పాల్గొన్నారు





## గాంధీ ఆసుపత్రి కి స్పెషల్ ఆఫీసర్ ను నియమిస్తాం...

- ఓపీ విభాగాల్లో పర్యటించిన మంత్రి
- వైద్యాధికారులతో కలసి రివ్యూ మీటింగ్



**సికింద్రాబాద్, ఆగస్టు 19 ( సిద్దిపేట పవర్) :** రాష్ట్రంలోనే పెద్ద ఆసుపత్రిగా పేరుగాంచిన గాంధీ ఆసుపత్రిలో ఎప్పటి కప్పుడు సమస్యల పరిష్కారానికి, అడ్మినిస్ట్రేషన్ లో లోపాలు లేకుండా ఓ స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలనే ఆలోచన ఉన్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. మంగళవారం వైద్య శాఖ ఉన్నతాధికారులతో కలసి మంత్రి గాంధీ ఆసుపత్రిని సందర్శించారు. ఇటీవల పత్రికల్లో గాంధీ ఆసుపత్రి గురించి చాలా వార్తలు వస్తున్నాయని, అసలు గాంధీలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి ఈ రోజు గాంధీకి వచ్చినట్లు మంత్రి అన్నారు. ఈసందర్భంగా ఓపీ బ్లాక్ లోని పలు వైద్య విభాగాలను పరిశీలించారు. అక్కడ రోగులకు అందుతున్న వైద్యం గురించి, వైద్య పరికరాల పనితీరు గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయా వైద్య విభాగాల వద్ద ఉన్న ఔట్ పేషంట్లతో వారి ఆరోగ్య పరిస్థితి, తదితర అంశాల గురించి మాట్లాడారు. ఎంసీహెచ్ బిల్డింగ్ కు వెళ్ళి ఐవీఎఫ్ సెంటర్ సందర్శించి, కేసుల పురోగతి గురించి డాక్టర్లను అడిగారు. అనంతరం గాంధీ ఆసుపత్రి మెయిన్ బిల్డింగ్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, గాంధీ లోని వైద్య విభాగాల హెచ్ఓడీలతో కలసి సమావేశమై, రివ్యూ నిర్వహించారు. సమావేశంలో గాంధీలోని సమస్యలు, వైద్య పరికరాల కొరత, పేషంట్ల కు అందుతున్న వైద్యం, డ్రైనేజీ,తదితర అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. పేషంట్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, సిబ్బంది సమస్యల పరిష్కారంపై అధికారులతో ఈ రోజు చర్చించినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, ఎలక్ట్రిసిటీ రిపేర్లు, ఫైర్ ఎక్విప్ మెంట్, ఎస్టీపీలు, నర్సింగ్ సిబ్బంది కొరత తీరుస్తామన్నారు. మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్స్ ఒకే ఫ్లోర్ లో ఉండాలనే ఆలోచన ఉందని, ఈమేరకు వీటిలోని సాధకబాధకాలు పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటుచేస్తామన్నారు. తెలంగాణ లో ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల సంఖ్య పెరిగిందన్నారు. మానవ వనరులతో పాటు మెడికల్ ఎక్విప్ మెంట్ పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. 12 మంది బయోమెడికల్ ఇంజనీర్లు అవసరం ఉందని, ఈ పోస్టులను క్రియేట్ చేస్తామన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద గాంధీలో వివిద పనులు చేయడానికి ఐసీఐసీఐ, పవర్ గ్రిడ్,ఎన్టీపీసీ సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. పేషంట్ల అటెండర్ల కోసం పర్మినెంట్ స్ట్రక్చర్ ఏర్పాటు చెయ్యాలని, దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. రూ.ఐదు కోట్లతో ఎస్టీపీ ప్లాంట్ లను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలోనే మొదటి ప్రభుత్వ ఐవీఎఫ్ సెంటర్ గాంధీ ఎంసీహెచ్ లో చక్కగా పనిచేస్తుందని, ఇప్పటివరకు 23 కేసులను ఎంపిక చేశామని, ఇందులో రెండు పాజిటివ్ రిజల్ట్ వచ్చాయన్నారు. ఈ సంఖ్యను మరింత పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ప్రైవేట్ ఐవీఎఫ్ సెంటర్లకు ధీటుగా ప్రభుత్వ ఐవీఎఫ్ సెంటర్ల సేవలను పెంచడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఐయూఐ కింద ఆరు కేసులు పాజిటివ్ వచ్చాయన్నారు. గాంధీ మెడికల్ కాలేజీ మెడికల్ స్టూడెంట్స్ హాస్టల్ బిల్డింగ్ ల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. గాంధీ లో ప్రస్తుతం 2016 బెడ్లు ఉన్నాయని, ఈ సంఖ్యకు అనుగుణంగా వసతులు, సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. గాంధీలోనే కాకుండా ప్లేట్ల బురుజు లో కూడ ఐవీఎఫ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, త్వరలో కొండాపూర్ లో ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో మొత్తం 379 ఐవీఎఫ్ సెంటర్లు ఉంటే ఇందులో 150 కి పైగా ఒక్క హైదరాబాద్ లోనే ఉన్నాయని, ప్రభుత్వ నిబంధనాలకు విరుద్ధంగా సెంటర్లు పనిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గాంధీ లోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది నాలుగు నెలల పెండింగ్ జీతాలను ఇస్తామన్నారు. డీఎంఈ డా.నరేంద్ర కుమార్, రాష్ట్ర వైద్య, విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్, ఫ్యామిలీ అండ్ వెల్ఫేర్ డైరెక్టర్ ఎస్.సంగీతా, డీఎంహెచ్వో డా.వెంకటి, సూపరింటెండెంట్ డా.రాజకుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.సునీల్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం పూజలు

**ప్రజలకు అందుబాటులోకి వైశ్య భవన్ - మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి**

**సిద్ది పేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ లో గత ప్రభుత్వం, కేటాయించిన నిధులతో నిర్మించిన వైశ్య భవన్ అందుబాటులోకి వచ్చిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి అన్నారు. సోమవారం గజ్వేల్ వైశ్య భవన్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం పూజలు వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, హోమం, శివపార్వతుల కల్యాణం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు,సామూహిక వాసవి పారాయణం,నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ లో నిర్మించిన వైశ్య భవన్ అందుబాటులోకి వచ్చిందని ఈ వైశ్య భవన్ ను అందరూ వినియోగించుకోవాలని సూచిస్తూ, గత ప్రభుత్వం హయాంలో మాజీ. ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, బి ఆర్ ఎస్ నేతల ఆధ్వర్యంలో కేటాయించిన నిధులతో, ఆర్యవైశ్యుల విరాళాలతో అందరి సహకారంతో అత్యంత అద్భుతంగా నిర్మించిన వైశ్య భవన్ శ్రీ వాసవి కన్వెన్షన్ ఆర్యవైశ్యులతోపాటు అన్నికులాల వారికి పెళ్లిళ్లు శుభకార్యాలు నిర్వహించుకోవడానికి వాసవి భవన్ అందుబాటులోకి వచ్చిందని గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు రుణపడి ఉంటారని అన్నారు. శ్రావణమాసం పూజలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నాయకులు మహిళలు యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## వాంకిడి ఘటనలో తెలంగాణ ప్రభుత్వానికి ఎన్హెచ్ఆర్సీ నోటీసులు

**సికింద్రాబాద్, ఆగస్టు 19 ( సిద్దిపేట పవర్ ) :** తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు ఇచ్చింది. వాంకిడి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ కలుషిత ఆహారం తిని 22 రోజులు మృత్యువు తో పోరాడి గత ఏడాది నవంబర్ 25 న మృతి చెందిన విషయం విదితమే. ఈ ఘటనలో సుమారు 60 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం తో అనారోగ్యానికి గురయ్యారు. మృత్యువాతకు గురవుతున్న తెలంగాణ బిడ్డలు, విజ్ఞప్తులు, వినతిపత్రాలు, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా మొత్తుకున్నా, ప్రజలు ధర్నాలు చేసిన ప్రభుత్వ యంత్రాంగం కదలడం లేదంటూ గతంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ ను ప్రముఖ న్యాయవాది రామారావు ఇమ్మానేని ఆశ్రయించారు. కేసు నంబర్ 318/36/19/2025 ను విచారణ చేపట్టిన జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా ఐ ఏ ఎస్ కు నోటీసులు జారీ చేసింది. వాంకిడి ఘటనపై నాలుగు వారాలలో సమగ్ర నివేదిక సమర్పించవలసిందిగా ఆదేశాలు ఇచ్చినట్లు అడ్వకేట్ రామారావు తెలిపారు.

# కాంగ్రెస్ అటావో తెలంగాణ బచావో

- యూరియా సమస్య పై అక్బర్ పేట-భూంపల్లి చౌరస్తా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో
- వర్షం లోనూ ఆందోళన..





**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 19 ప్రతినిధి**

యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం పై ధ్వజమెత్తిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులను అరి గోస పెడుతున్న యూరియా బస్తానే కాంగ్రెస్ ప్రభుత్వం కు ఉరితాడుగా మారుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు.. యూరియా సరఫరా లో ప్రభుత్వ నిర్లక్ష్యం కు నిరసనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లోని అక్బర్ పేట భూంపల్లి చౌరస్తా లో దుబ్బాక ఎమ్మెల్యే,జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత న రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు.. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా అయి తెలంగాణ కు చేసిందేమి లేదని, ఢిల్లీకి డబ్బు సంచులు మాత్రం పంపిస్తున్నడన్నారు..

తెలంగాణ నుండి ఢిల్లీకి డబ్బు సంచులు పంపుతున్న వారికి ఢిల్లీ నుండి యూరియా సంచులు తెచ్చే సోయి లేదని ఆయన ఏద్దేవా చేశారు.. కాలం ఏనుకా ముందు అయిందని నేడు నీళ్ళొస్తున్నాయని, యూరియా లేక రైతులు కన్నీళ్ల పర్యంత మవుతున్నారని, మీకు ఓట్లేసి రైతులు దుఃఖ పడటానికేనా అని అయన ప్రశ్నించారు. ఎక్కడ చూసినా లారీ యూరియా వొస్తే 2 వేల మంది లైన్ కడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

కేసీఆర్ హయంలో పదేళ్ల లో రాని యూరియా కొరత నేడు ఎందుకు వస్తుందని, కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాల చేతగాని తనం తోనే కదా అని ప్రశ్నించారు. మిమ్మల్ని ఎమన్నా మణులు, మాణిక్యాలు డబ్బులు అడిగామా, యూరియా బస్తాలు ఇవ్వాలంటే ఇవ్వడం లేదన్నారు.. కేసీఆర్ హాయంలో తాము ఎంపీగా ఉన్నప్పుడు ఎరువుల కోసం ముందస్తుగా ప్రణాళిక చేసేవారని రాష్ట్రానికి అయ్యే సాగు, అవసరమైన ఎరువుల గురించి మమ్మల్ని ముందే పురిమాయించే వారన్నారు.. వచ్చేలా పోరాటం చేయమని తెలిపేవారున్నారు. తెలంగాణ లో రైతులు యూరియా కోసం పోరాటం చేస్తుంటే రాష్ట్రంలోని బిజెపి కాంగ్రెస్ చెందిన ఎనిమిది 16 మంది ఎంపీలు ఎం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు..

రాష్ట్రంలో జిల్లాల్లో మండలాల్లో ఏం జరుగుతుంది, ఎంత నీళ్ళు వచ్చాయి ఎంత సాగు చేస్తున్నారు ఎంత ఎరువులు విత్తనాలు కావాలి అనే సమీక్ష లేదని ముఖ్యమంత్రి నుంచి మొదలు కొంటే మంత్రుల వరకు ఎవరు పట్టించుకోవడంలేదన్నారు.. వ్యవసాయ మంత్రి ఖమ్మంలో ఉంటాడని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిలాబాద్ లో ఉంటారని, వారికి మన గోసలు వారికి వినపడతాయా అని ఆయన ప్రశ్నించారు..

జిల్లా సమస్యలపై వారు ఎప్పుడైనా ఒక సమీక్ష చేశారా, ఒక సమస్య పరిష్కరించారా అని ఆయన ప్రశ్నించారు మన హరీష్ రావు మంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడ చూసినా ఆయనే కనబడేవారని, జిల్లాలోని అన్ని వ్యవస్థలు ఉరుకులు పరుగులతో పరిగెత్తేటివన్నారు. తెలంగాణ సిద్దిపేట జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు ఉన్నాయని వందల కిలోమీటర్ల కాల్వలు ఉన్నాయని మరి ప్రాజెక్టులలో నీళ్లు ఎన్నున్నాయి, పెద్ద, చిన్న కాలువల పరిస్థితి ఏంది ? సాగు చేసుకున్నారా వీటి గురించి నీటిపారుల శాఖ మంత్రి ఇంతవరకు సమీక్ష నిర్వహించలేదని ఆయనకు రైతులకు ఎంత ప్రేమ ఉందో అర్థమైతుందన్నారు.. ఈ ప్రాజెక్టు నుంచి ఉమ్మడి మెదక్ జిల్లాకు, సిరిసిల్ల, నల్గొండ, నిజాంబాద్ జిల్లాలకు సాగునీళ్లు అందుతాయన్నారు.. మా దుబ్బాక నియోజకవర్గంలో ఫ్యాక్టరీ లు లేవని,ఎవుసం మీదనే ఆధారపడడం జరుగుతుందని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.. రైతులు యూరియా కోసం వానల్లో ఎండల్లో కష్టపడుతుంటే ధర్నాలు చేస్తుంటే పరిష్కరించాల్సిన కాంగ్రెస్ నాయకులు రెయిన్ డాన్స్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు ఎక్కడన్నా మన ఇల్లు గాని కారు గాని ఖరాబ్ అయితే మరమ్మత్తు చేసుకుంటాం కదా, కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక పిల్లర్ కుంగిపోతే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కృంగిపోయిందని కూలిపోయింది అని మాట్లాడడం సిగ్గుచేటన్నారు.. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మేడిగడ్డ వద్ద గల పిల్లర్లు మాత్రమే కావని, ఎన్నో ప్రాజెక్టులు ఎన్నో పంపులు, బ్యారేజ్ లు, పంపు హౌస్ లో సబ్ స్టేషన్లు ఉంటాయని తెలుసుకోవాలన్నారు.. రాజకీయాలు పక్కన పెట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు.. కాంగ్రెస్ ప్రభుత్వ బంధంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించడానికి తెలంగాణ ఉద్యమం తరహా మరొక ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు కెసిఆర్ ఆయంలో రైతులు రోడ్డు మీదికి వచ్చిన దాఖలు లేవని నేడు రేవంత్ సర్కార్ పుణ్యమా రైతులు రోడ్డు మీద ధర్నాలు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.. ఈసందర్భంగా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వం లకు వ్యతిరేకం గా నినాదాలు చేశారు. వర్షం పడుతున్నా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులు, బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి గంట పాటు ఆందోళన కొనసాగించారు. పోలీసులు రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే ను, రైతులు, బి ఆర్ ఎస్ శ్రేణులను బలవంతంగా విరామంప జేశారు.



## శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వ విద్యాలయంలో కేంద్రీకృత భోజన శాల ప్రారంభం

**సిద్ది పేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ నియోజకవర్గంలోని ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వ విద్యాలయంలో విద్యార్థులతో సంభాషణ సమావేశం కేంద్రీకృత భోజనశాల ప్రారంభోత్సవం తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డితో కలిసి 19 ఆగస్టు 2025న సిద్దిపేట జిల్లా ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. మంత్రి, ఇతర ప్రముఖులతో కలిసి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని కేంద్రీకృత భోజనశాలను ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ బోర్డు సభ్యురాలు ఎం. రఘునందన్ రావు, భవానీ, రెడ్డి కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి ప్రముఖులకు హృదయపూర్వక స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన రంగాన్ని బలోపేతం చేయడానికి పరిశోధన మరియు సాంకేతిక పరిజ్ఞానాలను సమర్థవంతంగా వ్యాప్తి చేయడానికి ఉద్యాన అధికారులు ఉద్యాన విస్తరణ అధికారుల నియామకం యొక్క అవసరాన్ని నొక్కిచెప్పిన పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల అభిప్రాయాలను పంచుకోవడంతో సంభాషణ సమావేశం ప్రారంభమైంది. సమావేశాన్ని ఉద్దేశించి రైతుల పరిశోధన పనులను రైతుల రంగాలలో ఆచరణాత్మకంగా అమలు చేసి రైతు సమాజాన్ని ఒప్పించి ప్రయోజనం చేకూర్చాలని నొక్కి చెప్పారు. తరువాత తెలజ్ఞాన ప్రభుత్వం ఐ.ఎ.ఎస్ వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ ఎపిసి ఎం. రఘునందన్ రావు వ్యాఖ్యలు విభిన్న నైపుణ్యాలను అభివృద్ధి చేయడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశాయి అనేక ప్రైవేట్ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఇప్పుడు ఉద్యాన పై దృష్టి సారిస్తున్నందున విస్తృత అవకాశాలను అన్వేషించాలని విద్యార్థులకు సలహా ఇచ్చాయి. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి తన వ్యాఖ్యలలో, విద్యార్థులు ఎక్కువ క్షేత్ర అనుభవాన్ని పొందాలని, రైతులతో చురుకుగా సంభాషించాలని, సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని అదే సమయంలో రైతుల నుండి ఆచరణాత్మక జ్ఞానాన్ని నేర్చుకోవాలని నొక్కి చెప్పారు. ఉద్యాన రంగాన్ని బలోపేతం చేయడం భవిష్యత్తుకు చాలా ముఖ్యమైనదని, ఎందుకంటే ఇది రాష్ట్ర దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి అత్యంత ముఖ్యమైన మార్గాలలో ఒకటి అని ఆయన నొక్కి చెప్పారు. ఉద్యాన ఉత్పత్తులలో స్వయం సమృద్ధిని సాధించడానికి విశ్వవిద్యాలయం అధునాతన అవసరాల ఆధారిత పరిశోధనలపై దృష్టి పెట్టాలని, తద్వారా ఇతర రాష్ట్రాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆయన నొక్కి చెప్పారు. రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి ఉద్యాన ప్రాసెసింగ్ మార్కెటింగ్ సౌకర్యాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.రైతుల పొలాలను క్రమం తప్పకుండా సందర్శించడం ద్వారా మరియు ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం ద్వారా ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మంత్రి విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తరగతి గదుల నాలుగు గోడలకే పరిమితం కాకూడదని, బలమైన విషయ పరిజ్ఞానం ఆచరణాత్మక నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి వ్యవసాయ పద్ధతులతో చురుకుగా పాల్గొనాలని ఆయన హెచ్చరించారు. ఉద్యాన గ్రాడ్యుయేట్లకు విభిన్న పరిశ్రమలలో విస్తృత కెరీర్ అవకాశాలు ఉన్నాయని మరియు పరిమిత మార్గాలకే పరిమితం కాకూడదని కూడా ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమం లో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ప్రొపెసర్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేత

**దుబ్బాక, సిద్ది పేట పవర్ న్యూస్ ఆగస్టు 19 ప్రతినిధి** దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చికోడ్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కటికే కృష్ణోజీ కుటుంబానికి అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూకట్పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ ఆదేశాలతో 50 కిలోల బియ్యాన్ని అఖిల రాజ్ పౌండేషన్ సంస్థ ప్రతినిధులు అందజేశారు.మృతుడి కుటుంబానికి పేదలకు అఖిల రాజ్ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం అఖిల రాజ్ ఫౌండేషన్ సభ్యులు ఇనుప రవి,బండ నర్సిములు ,షాదుల్,యూసబ్ ఉదయ్, నర్సిములు,రాజు, బాబు, శ్రవణ్, కంకణాల చేంద్రం,ఇనుప పవన్, బాలశేఖర్,తదితరులు పాల్గొన్నారు.



## మహిళను కాపాడిన కానిస్టేబుల్

**చేర్యాల, ఆగస్టు 19 (సిద్ది పేట పవర్)** ఈరోజు ఉదయం 7:30 గంటలకు చేర్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ T.స్వామి చేర్యాల పెద్ద చెరువు కట్టపై వాకింగ్ చేస్తుండగా ఒక మహిళ చెరువు లోకి దిగి ఉండి ఏడ్చుకుంటూ లోపలికి వెళుతుండడం గమనించినారు. వెంటనే కానిస్టేబుల్ స్వామి చూసేసరికి ఆమె పూర్తిగా చెరువులోకి వెళ్ళినది, వెంటనే వెంటనే కానిస్టేబుల్ T.స్వామి స్పందించి వెంటనే చెరువు లోకి దూకి నీటిలో మునిగిన పాక రాణి అనే మహిళను కాపాడి సురక్షితంగా బయటికి తీసుకువచ్చినాడు. తర్వాత డ్యూటీలో ఉన్న బ్లూ కోర్ట్ సిబ్బందికి కాల్ చేసి అక్కడినుండి చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లి ఆమెను చూపించి ఆ తర్వాత ఆమెను చేర్యాల PS తీసుకువచ్చినారు, తర్వాత దీని గల కారణం మహిళలని అడిగి తెలుసుకునగా తన పేరు పాక రాణి w/o బాబు, వయసు 24 సం.లు చేర్యాల పట్టణం అని తెలిపింది..కుటుంబ కలహాలతో ఆత్మహత్య కి పాల్పడినట్లు తెలిపింది ..ఈ సందర్భంగా కానిస్టేబుల్ స్వామి నీ పలువురు అభినందించారు..



## వైద్యుల సమస్యల్ని పరిష్కరించాలని మంత్రి కి టీజీజీడీఏ నేతల వినతి

**సికింద్రాబాద్, ఆగస్ట్ 19 ( సిద్ది పేట పవర్) :** ప్రభుత్వ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గాంధీ ఆసుపత్రిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం గాంధీ యూనిట్ నేతలు వినతి పత్రం సమర్పించారు. కెరీర్ అడ్వాన్స్మెంట్, టైం బౌండ్ ప్రమోషన్స్ అమలు చేయాలని, వైద్యులకు ట్రాన్స్ ఫర్స్ ప్రతి ఏడాది నిర్వహించాలని మంత్రిని కోరారు. గాంధీ ఆసుపత్రిలోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామి ఇచ్చినందుకు టీజీజీడీఏ నేతలు మంత్రిని సన్మానించారు. డాకర్ల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని మంత్రి హామి ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. టీజీజీడీఏ గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ డా.భూపేందర్ రాథోడ్, సెక్రటరీ జనరల్ డా.అబ్బయ్య, నాయకులు డా.మురళీ,డా.కళ్యాణ్ చక్రవర్తి,డా. రవి,డా.సుబోధ్ కుమార్,డా.నవీన్ పాల్గొన్నారు.